Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/2024/86143

WANTED
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
చిత్తూరు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు, జిల్లా కేంద్రాలలో స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి. అనుభవం,అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి సెల్ : 9440815774

Associate Editor: K L KRISHNAM RAJU | Volume: 6 | Issue : 75 | Sunday 16.02.2025 | Price : Rs.3/- | Pages : 4

అసోసియేట్ ఎడిటర్ కే ఎల్ కృష్ణంరాజు | సంపుటి: 6 | సంచిక : 75 | ఆదివారం 16. 02. 2025 | వెల : రూ.3/- | పేజీలు 4

స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే...

# రాష్ట్రానికి మేలు

**ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టేది లేదు.. సీఎం చంద్రబాబు వార్నింగ్..**

**˘ంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం**

నెల్లూరు, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తప్పు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గంజాయి సహా మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు ఆయన చెప్పారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా సహా ఇతర నేరాలకు పాల్పడిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. నెల్లూరు జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా కందుకూరు మండలం దూబగుంట లో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్" కార్యక్రమానికి హాజరయ్యారు. స్థానికులతో కలిసి పారిశుధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మిగతా 2 లో




తప్పు చేసిన వైసీపీ నేతలు...

## తప్పించుకోలేరు

**: మంత్రి నారా లోకేశ్**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ అరెస్ట్ అంశంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. దళితుడిని కిడ్నాప్ చేసినందుకు వల్లభనేని వంశీ జైలుకెళ్లారని స్పష్టం చేశారు. వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయని తెలిపారు. తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరని లోకేశ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారని, ప్రజా సమస్యలపై పోరాడిన తమపై అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.

**లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు**

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

వంశీని కలుస్తానని...

## జగన్ చెప్పారు




అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** విజయవాడ జైల్లో ఉన్న వైసీపీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని ఆయన భార్య పంకజశ్రీ కలిశారు. శనివారం తన భర్తతో ఆమె ములాఖత్ అయ్యారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడుతూ... సబ్ జైల్లో తన భర్త వంశీ ప్రాణాలకు హాని ఉందని అన్నారు. తన భర్తను అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారని చెప్పారు. వంశీపై తప్పుడు కేసు పెట్టారని, ఆయన రిమాండ్ లో మాత్రమే ఉన్నారని, మిగతా 2 లో

ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో....

## జెర పైలం: కేటీఆర్



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి, సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటని, మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటని ప్రశ్నించారు. నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు, ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా అని నిలదీశారు. తెలంగాణ ఆడబిడ్డలారా ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలంగా ఉండాలని సూచించారు. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్ష ఎందుకని, కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్‌కు ఇంత కోపమా అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. "నిన్న గేటు ఎత్తుకెళ్లారు, నేడు స్టార్టర్లు పీక్కెళ్లారు.. ఇక రేపు పుస్తెలతాళ్లు లాక్కెళతారా??. తెలంగాణ ఆడబిడ్డలారా.. ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో జెర పైలం. అప్పుల పాలైన అన్నదాతలపై ఇంత కక్షనా? కష్టాల్లో ఉన్న కర్షకులపై కాంగ్రెస్ కు ఇంత కోపమా? సాగు నీళ్లిచ్చే సోయి లేదు.. పంటలు ఎండుతున్నా పట్టింపు లేదు. కానీ.. రైతులు అష్టకష్టాలు మిగతా 2 లో

కూటమి పాలనలో రైతులు...

## ఇబ్బందులు : కాకాణి

**అన్నదాతలపై చంద్రబాబు పగ పెంచుకున్నారు: కాకాణి**

**కూటమి పాలనలో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న కాకాణి**

**రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేశారని మండిపాటు**

**మిర్చి రైతులు రూ. 6 వేల కోట్ల మేర నష్టపోతున్నారని ఆవేదన**

అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్** :కూటమి పాలనలో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మాజీ మంత్రి, వైసీపీ నేత కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. రైతులను దళారులు దోచుకుంటుంటే ప్రభుత్వం చోద్యం చూస్తోందా? అని ప్రశ్నించారు. అన్నదాతలపై ముఖ్యమంత్రి మిగతా 2 లో



మోదీ కులం గురించి మాట్లాడినందుకు రేవంత్ రెడ్డి...

## క్షమాపణలు చెప్పాలి

ఒక బీసీ ప్రధానిగా రాణిస్తుంటే అగ్రవర్ణాలు... జీర్ణించుకోలేకపోతున్నాయి

మోదీ కన్వర్టెడ్ బీసీ అన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఖండించిన ఆర్.కృష్ణయ్య

రిజర్వేషన్లను పక్కదారి పట్టించేందుకే మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారన్న ఎంపీ

: రేవంత్ రెడ్డిపై ఆర్.కృష్ణయ్య ఆగ్రహం



హైదరాబాద్, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కన్వర్టెడ్ బీసీ అంటూ చేసిన వ్యాఖ్యలను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఒక బీసీ ప్రధానమంత్రి గొప్పగా రాణిస్తుంటే అగ్రవర్ణాల్లోని కొంతమంది జీర్ణించుకోలేకపోతున్నారని మండిపడ్డారు. అత్యున్నత ప్రధాన మంత్రి పదవిని బీసీ చేపడితే ఓర్వలేకపోతున్నారన్నారు. ఈరోజు విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో బీసీ సంఘాల మిగతా 2 లో



టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి ...

## అన్ని అనుమతులు

**ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేస్ట్... రాజీనామా చేయాలి: కవిత**

**ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలన్న కవిత**

**అభివృద్ధిలో వీరు చేసిందేమీ లేదని విమర్శ**

ఖమ్మం, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని మిగతా 2 లో

వంశీని జగన్...

## వెనకేసుకొస్తున్నారు

**: ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు**



అమరావతి, **చిత్తూరు ఎక్స్‌ప్రెస్ :** వైసీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ ఒక వ్యవస్థీకృత నేరస్తుడని ఏపీ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. అలాంటి నేరస్తుడిని సమర్థిస్తూ వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం ఆయన నేర స్వభావాన్ని చాటుతోందని విమర్శించారు. మహిళలు, దళితులు అంటే జగన్ కు చిన్నచూపు మిగతా 2 లో

# సంపాదకీయం

## భారతీయ సినిమా పితామహుడు... దాదాసాహెబ్ ఫాల్కే

భారతీయ సినిమా పితామహుడు దాదాసాహెబ్ ఫాల్కే అసలు పేరు ధుండీరాజ్ గోవింద్ ఫాల్కే ఆయన ఒక భారతీయ సినీ నిర్మాత, దర్శకుడు, స్క్రీన్‌ప్లే-రచయిత, భారతీయ సినిమా పితామహుడు అని కూడా ప్రసిద్ధి. ఇతడి ప్రథమ సినిమా రాజా హరిశ్చంద్ర (భారతీయ మొదటి సినిమా) 1913. ఇతడు తన జీవితంలో 95 ఫీచర్ ఫిల్మ్ లు, నిర్మించాడు. బొంబాయిలో భారతీయ సినిమా జూబ్లీ ఉత్సవాల సందర్భంగా 1939 లో ఫాల్కేకు అయిదువేల రూపాయలు పర్సు బహూకరించారు. 1966 లో ఇతని పేరు మీద దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు, భారత ప్రభుత్వంచే స్థాపించబడింది. దాదాసాహెబ్ ఫాల్కే సంస్కృత పండితుని కుమారుడు. ఏప్రిల్ 30 ,1870లో నాసిక్‌లోని త్రయంబకేశ్వర్‌లో జన్మించారు. బొంబాయిలోని జెజె కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో, బరోడాలోని కళాభవన్ విద్యార్థి. మంచి చిత్రకారుడు, నాటకాల్లో మేకప్ వేశారు. మంచి మెజీషియన్ కూడా... ప్రింటింగ్ ప్రెస్‌ను ఏర్పాటు చేశారు. ఆ కాలంలోనే ప్రింటింగ్‌లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం కోసం జర్మనీ వెళ్లాలనుకున్నారు. సినిమాకు సంబంధించిన వార్త ఒకటి పత్రికలో వచ్చింది. తనను ఆ వార్త బాగా ఆలోచింపజేసింది. మన దేశంలో కూడా సినిమాను ఎందుకు తీయకూడదు అనే ఆలోచన అతన్ని కుదురుగా ఉండనివ్వలేదు. తన వద్ద ఉన్న డబ్బు, మిత్రుల నుంచి తీసుకున్న అప్పు, జీవిత బీమా డబ్బు మొత్తం తీసుకొని సినిమా నిర్మాణానికి సంబంధించిన పరికరాలు కొనడానికి 1912లో ఇంగ్లాండ్ వెళ్లారు. అయితే ఫాల్కేకు తాను చరిత్ర సృష్టించబోతున్నానని తెలియదు, అదే తన జీవితాన్ని పేదరికంలోకి నెట్టివేస్తుందనీ ఊహించలేదు. ఫాల్కే 1913లో రాజా హరిశ్చంద్ర, ఆదే సంవత్సరం మోహినీ భస్మాసుర, సత్యవాన్ సావిత్రి (1914) శ్రీకృష్ణ జననం (1918) కాళీయ మర్దన్ (1919) నిర్మించారు. ఆ తరువాత సినిమా రంగంలో క్రమంగా వ్యాపార ధోరణి మొదలైంది. దాంతో పాల్కే పక్కకు తప్పుకున్నారు. సినిమా ప్రేమ ఆయన్ని నిలువనివ్వలేదు. తన పలుకుబడి, పరిచయాలు ఉపయోగించి నిధులు సమీకరించి 1937లో గంగావతరణ సినిమా తీశారు. నిండా మునిగిపోయారు. సినిమాను వ్యాపారంగా చూసి ఉంటే ఆయన పరిస్థితి బాగానే ఉండేది. సినిమాను విపరీతంగా ప్రేమించి దెబ్బతిన్నారు. తన వారసులను పేదరికంలోకి నెట్టేశారు. ఆయన దేశానికి తీసుకు వచ్చిన సినిమాతో సినీ వ్యాపారులు కోట్లు సంపాదించారు. పాపులారిటీని, రాజకీయాల్లో పదవులు సంపాదించారు కానీ ఫాల్కే మాత్రం కఠిక దరిద్రంలో మరణించారు. ఆయన కుమారుడు ముంబై వీధుల్లో చిల్లర వ్యాపారిగా జీవితం గడిపారు. బాగున్న రోజుల్లో ఫాల్కే ఫోర్డ్ కారును ఉపయోగించేవారు. 1920 ప్రాంతంలో ఆ కారులోనే షూటింగ్‌కు వెళ్లేవారు. తిరిగి సినిమా తీయాలని నిర్ణయించుకున్న కాలంలో దాన్ని అమ్మేశారు. ఆ కారు పెళ్ళిళ్ల ఊరేగింపునకు ఉపయోగించారు. ఐదేళ్ల క్రితం ఈ కారు నాసిక్ డంప్ యార్డ్‌లో లభించింది. తొలి భారతీయ సినిమా కెమెరాను ఫాల్కే జర్మనీ నుంచి తెప్పించారు. అదేమైందో ఇప్పుడు ఎవరికీ తెలియదు. సినిమా నిర్మాణానికి ఎలాంటి ఏర్పాట్లు లేని కాలంలో ఎంతో వ్యయ ప్రయాసల కోర్చి ఫాల్కే తొలి సినిమా తీశారు. ఫాల్కే భార్య సరస్వతి భారతీయ తొలి సినిమా రాజా హరిశ్చంద్ర నిర్మాణంలో కీలక భూమిక పోషించారు. ఆమెనే తొలి భారతీయ సినిమా టెక్నీషియన్. సరస్వతి షూటింగ్ సమయంలో వెలుతురు కెమెరాపై పడకుండా బెడ్ షీట్‌ను అడ్డుగా పట్టుకుని ఉండేవారట. షూటింగ్‌కు కావలసినవన్నీ సమకూర్చేవారు. రాత్రి పూట క్యాండిల్ వెలుగులోనే ఈ సినిమాకు సంబంధించిన సాంకేతిక పనులు నిర్వహించేవారు. సినిమా బృందం 60-70 మందికి ఆమెనే వంట చేసి పెట్టేవారు. రాజా హరిశ్చంద్రలో హరిశ్చంద్రుని కుమారునిగా ఫాల్కే కుమారుడు బాలచంద్ర నటించారు. తొలి భారతీయ బాలనటుడు అతనే. శ్రీకృష్ణ జననం, కాళీయ మర్దన్‌లో బాల శ్రీకృష్ణునిగా మందాకిని నటించారు. ఆమె ఫాల్కే పెద్ద కూతురు. ఆమెనే తొలి భారతీయ బాలనటి. భారతీయ సినిమా రజతోత్సవ వేడుకల్లో దాదాసాహెబ్ ఫాల్కే ఒక అనామకుడిగా కూర్చోవడం చూసిన శాంతారాం ఆయన్ని గుర్తించి వేదికపైకి తీసుకు పోయి 1938లో అప్పటికప్పుడు వేదికపై ఐదువేల రూపాయల పర్స్ అందజేశారు. ఆ డబ్బుతో ఫాల్కే తిరిగి సినిమా తీస్తాడేమోనని చాలా మంది భయపడ్డారు. ఎందుకంటే సినిమా అంటే ఆ మహనీయునికి అంత పిచ్చి. అందరూ ఒత్తిడి తెచ్చి ఆ డబ్బుతో నాసిక్‌లో ఒక ఇంటిని కొనిపించారు. అప్పటి వరకు ఫాల్కేకు సొంత ఇల్లు కూడా లేదు. ఆ ఇంటిలోనే తుది శ్వాస విడిచారు. బొంబాయిలో జూబ్లీ ఉత్సవాల సందర్భంగా బహుమతి పొందిన తర్వాత ఫాల్కే పేదరికంతోనే స్వగ్రామం చేరుకున్నాడు. దాదాపు అందరూ మర్చి పోయిన తరుణంలో 1944, ఫిబ్రవరి 16 న తుది శ్వాస విడిచాడు. 90 సినిమాలను నిర్మించిన భారతీయ సినిమా పితామహుడు దరిద్రంతోనే కన్నుమూసినా, ఈ నాటికీ అతని జీవన మూల్యాలు ఆదర్శంగా, స్ఫూర్తినిచ్చేవిగానే ఉన్నాయి. అతని పేరు మీద జాతీయ అవార్డుల సంరంభం ప్రతి యేటా జరుగుతున్నా, అతని జీవిత చరమాంకం ఎంతటి దైన్యావస్థలో గడిచిందో ఎవరూ తలచకపోవటం శోచనీయం.

# జగన్ చాప్టర్ క్లోజ్..

## : బుద్దా వెంకన్న సంచలన వ్యాఖ్యలు

విజయవాడ, ఫిబ్రవరి 15: మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్ అయ్యారు. వైసీపీ హయాంలో పిల్ల సైకో వంశీ బూతులు, చేష్టలు సభ్య సమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. వంశీ అరెస్టుతో ఇంతకాలానికి తగిన శిక్ష పడిందని ప్రజలంతా అభిప్రాయపడ్డారన్నారు. ఎక్స్‌లో పెద్ద సైకో ఈ పిల్ల సైకోకు మద్దతుగా పోస్ట్ పెట్టారని మండిపడ్డారు. వంశీ, కొడాలి నాని బూతుల వల్ల కూడా నష్టం జరిగిందని వైసీపీ నేతలే చెబుతున్నారని.. ఆరోజు వారందరితో బండ బూతులు తిట్టించిన జగన్ .. ఇప్పుడు నీతి సూత్రాలు చెబుతున్నారని వ్యాఖ్యలు చేశారు. వారందరినీ ప్రోత్సహించాడు కాబట్టే జగన్‌కు ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చేశారన్నారు.

**నీలా ఆడవాళ్లను తిట్టించము...**

"నీకు 11 సీట్లు వచ్చాయంటే.. ప్రతిపక్ష హోదా ఇవ్వద్దని ప్రజలే డిసైడ్ చేశారు. అయినా నాకు ప్రతిపక్ష హోదా కావాలంటూ జగన్ మాట్లాడుతున్నాడు. కొడాలి నాని, వల్లభనేని వంశీలు సిగ్గూ శరం లేకుండా మాట్లాడినా జగన్ భుజం తట్టి ప్రోత్సహించాడు. వాళ్లిద్దరూ టీడీపీలో ఉన్నప్పుడు ఇలాంటి మాటలు ఎప్పుడూ మాట్లాడలేదే. అలా ఎవరైనా వాగితే.. మా అధినేత చంద్రబాబు వెంటనే సస్పెండ్ చేసేవారు. నీలాగా .. నీచమైన రాజకీయాలు చేసి ఇంట్లో ఆడవాళ్లను తిట్టించే సంస్కృతి టీడీపీకి లేదు" అని అన్నారు.

**తల్లిని, చెల్లిని వదలలేదు...:** గత ఐదేళ్లల్లో మీరు చేసిన అరాచకాలు అన్నీ ఇన్నీ కావన్నారు. టీడీపీకి జై కొట్టిన కార్యకర్తలను కూడా అరెస్టు చేయించారు, చంపించారని ఆగ్రహించారు. అయినా ప్రజల కోసం, పార్టీ కోసం టీడీపీ కార్యకర్తలు పోరాటం చేశారన్నారు. "మేము దమ్ముగా ధైర్యంగా మాట్లాడి.. నీ అవినీతిని ప్రశ్నించాం. చివరకు నీ తల్లిని, చెల్లిని కూడా.. నీచంగా మాట్లాడించిన దుర్మార్గుడివి నువ్వు. నీలాగా ఇంట్లో ఆడవాళ్లను తిట్టించి పైశాచిక ఆనందం పొందేవారు రాజకీయాల్లో ఉండేందుకు కనీస అర్హత కూడా లేదు. నీ పిల్ల సైకోని అరెస్టు చేస్తే.. నువ్వు ఎక్స్‌లో పోస్టు పెట్టావంటే.. నువ్వు ఎంత నీచుడివో అర్థం అవుతుంది. ఎన్టీఆర్ కుమార్తెగా, చంద్రబాబు సతీమణిగా భువనేశ్వరమ్మకు సమాజంలో గుర్తింపు, గౌరవం ఉంది. తండ్రి, భర్త సీఎంలుగా ఉన్నప్పటికీ.. తనకంటూ సొంతంగా పారిశ్రామిక వేత్తగా ఎదిగి వేలాది మందికి ఉపాధి కల్పించారు. అటువంటి తల్లిని అవమానిస్తే, నీచంగా మాట్లాడితే.. నవ్వుకుంటూ సైకో లాగా ఆనందాన్ని పొందుతావా. తల్లిని, చెల్లినే గౌరవించని జగన్‌కు.. ఇంతకన్నా సంస్కారం ఉంటుందా" అంటూ విమర్శలు గుప్పించారు.

**వారంతా ఊచలు లెక్కించాల్సిందే.. :** జగన్ అధికారాన్ని చూసి విర్రవీగిన వారంతా తప్పకుండా ఊచలు లెక్కిస్తారని హెచ్చరించారు. నారా లోకేష్ తన పాదయాత్రలోనే రెడ్ బుక్ ద్వారా చెప్పారని.. నాడు నోటి దూల తీర్చుకున్న వారికి నేడు చట్టపరంగా దూల తీరుస్తామని ప్రకటించారన్నారు. ఇప్పుడు చేసిన తప్పులకు అరెస్టులు చేస్తుంటే గగ్గోలు పెడుతున్నారన్నారన్నారు. కళ్లు మూసుకుపోయి, అధికార మదంతో మదమెక్కి వాగారని విరుచుకుపడ్డారు. కొడాలి నాని, వంశీ, అంబటి రాంబాబు, అనిల్ యాదవ్, వెల్లంపల్లి శ్రీనివాసరావు, రోజా వంటి వారితో ట్రైనింగ్ ఇచ్చి జగనే మాట్లాడించారని ఆరోపించారు. జగనే స్వయంగా తనకు 40 నిమిషాలు ట్రైనింగ్ ఇచ్చి తిట్టించాడని విజయసాయిరెడ్డి చెప్పారన్నారు. రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేని జగన్ .. ఇంట్లో ఆడవాళ్లను తిట్టించారని మండిపడ్డారు.

**మనిషిగా బతకడం నేర్చుకో... :** "అదే మా అధినేత చంద్రబాబు .. మమ్మలను నోరు జారితే ఊరుకోరు. వంశీ, కొడాలి నానితో మాట్లాడించిన జగన్‌కు రాజకీయంగా చరిత్ర ముగిసింది. ప్రజలు ఛీ కొట్టి 11 సీట్లు ఇచ్చారు. ఈసారి అవి కూడా ఇవ్వరు. రాజకీయంగా జగన్ చాప్టర్ క్లోజ్.. ఇప్పుడు అయినా మనిషిగా బతకడం నేర్చుకోవాలని హితవుపలికారు. జగన్ మళ్లీ అధికారంలోకి రావడం జరగదని.. ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయిపోయారని టీడీపీ నేత బుద్దా వెంకన్న పేర్కొన్నారు.



# మోదీ కులం గురించి ...



ప్రతినిధులతో కృష్ణయ్య సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీసీ కుల గణన తప్పులతడకగా సాగిందని, ఈ అంశాన్ని పక్కదారి పట్టించేందుకే నరేంద్ర మోదీ కులాన్ని తెరపైకి తెచ్చారని ఆరోపించారు. ప్రధాన మంత్రిపై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ఆయన అన్నారు. బీసీ సమస్యలను పక్కదారి పట్టించేందుకు రేవంత్ రెడ్డి కొత్త ఎత్తుగడ వేశారన్నారు. మోదీ బీసీ కాదనడానికి ఆధారాలు లేకపోయినప్పటికీ ఆ అంశాన్ని తెరపైకి తీసుకువచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు దేశంలోని బీసీలను అవమానించడమే అన్నారు. ఇందుకు ఆయన క్షమాపణలు చెప్పాలని ఆర్.కృష్ణయ్య అన్నారు. దేశంలో బీసీలకు రక్షణ కల్పించడానికి మోదీ చర్యలు చేపట్టారని ఆయన అన్నారు. బీసీ కమిషన్‌కు రాజ్యాంగ బద్ధత కల్పించారని, విస్తృత అధికారాలు ఇచ్చారని అన్నారు. బీసీలపై చిత్తశుద్ధి ఉంటే రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. ఇదివరకు సర్వేలో ప్రభుత్వం ఎన్నో ప్రశ్నలు అడిగిందని, అవన్నీ కాకుండా 3 ప్రశ్నలతో ఇంటింటికి సర్వే చేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్ల అంశాన్ని కేంద్రం పరిధిలోకి నెట్టి చేతులు దులుపుకుంటే ఊరుకునేది లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే...



సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. పరిసరాలు శుభ్రంగా ఉండేందుకు అందరూ శ్రమించాలి. ఏపీని స్వచ్ఛాంధ్ర చేయాలని సంకల్పించాం. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలి. స్వచ్ఛమైన ఆలోచనలు చేస్తేనే రాష్ట్రానికి మేలు జరుగుతుంది. నేరస్థుల పట్ల కఠినంగా ఉంటాం. ఆడబిడ్డల జోలికి వచ్చిన వారిని వదిలేది లేదు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించం. గంజాయి రవాణాదారులపై ఉక్కుపాదం మోపుతున్నాం. గత ప్రభుత్వంలో చెత్తపైనా పన్ను వేసి ప్రజలను వేధించారు. ప్రస్తుతం చెత్తను పునర్వినియోగం చేసేందుకు యోచిస్తున్నాం. చెత్త నుంచి సంపద సృష్టికి ప్రయత్నిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్‌ను వైసీపీ ప్రభుత్వం అప్పుల రాష్ట్రంగా మార్చింది. సంపద సృష్టిస్తేనే అభివృద్ధి జరుగుతుంది. ఏపీలో 50 శాతం పచ్చదనం పెంచేందుకు కృషి చేస్తున్నాం. ప్రతినెలా పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. రాష్ట్రంలో 64 లక్షల మందికి రూ.33 వేలకోట్ల పెన్షన్లు ఇస్తున్నాం. గత ఐదేళ్లుగా రోడ్లపై తట్టెడు మట్టి కూడా వైసీపీ సర్కార్ వేయలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలన్నీ పూడ్చి వేశాం. కేవలం 8 నెలల్లోనే ఎన్నో కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. దీపం పథకం కింద మహిళలకు ఉచిత సిలిండర్లు ఇస్తున్నాం. ప్రజల కోసం ఇంకా ఎంతో చేయాలని ఉంది. ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగే పరిస్థితి రాకూడదనే.. వాట్సాప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం. సెల్‌ఫోన్ ద్వారానే సేవలు పొందేలా ఏర్పాట్లు చేశాం. ఒక్క మెసేజ్ పెడితే చాలు సర్టిఫికెట్ వచ్చేస్తుంది. యువత ఉద్యోగం చేయడం కాదు.. ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలి. ఎన్టీఆర్ హయాంలో మండల వ్యవస్థలు తీసుకువస్తే.. ప్రస్తుతం ప్రజల వద్దకే పాలన మేము తీసుకొచ్చామని" చెప్పారు.

# జగన్ ప్రభుత్వంలో ఆ నిధులు స్వాహా

## ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు: దేశంలోనే పరిశుభ్రతలో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలన్నది సీఎం చంద్రబాబు లక్ష్యమని ఏపీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు "స్వచ్ఛ ఆంధ్రా - స్వచ్ఛ దివాస్" నిర్వహించుకుంటున్నామని తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ కార్యక్రమం జరగాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారని అన్నారు. మన ఇళ్లు, ఇంటి పరిసరాలు, ఊరు పరిశుభ్రంగా ఉంటే దేశం శుభ్రంగా ఉంటుందని తెలిపారు. అధికారులు, కూటమి పార్టీల నేతలు, ప్రజాప్రతినిధులు కలిసి ప్రజలను జాగృతం చేయాలని సూచించారు. గతంలో ఆత్మకూరు నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు తీసిందని అన్నారు. గడిచిన ఐదేళ్లుగా అభివృద్ధి నిలిచిపోయిందని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. బలహీనవర్గాల బాలికల గురుకుల పాఠశాలలను 60 మంది పిల్లలతో ప్రారంభించినట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి గుర్తుచేశారు. ఎక్కడా లేని సౌకర్యాలు ఈ పాఠశాలల్లో కల్పించామని చెప్పారు. ప్రభుత్వం రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీని మంజూరు చేసిందన్నారు. రాష్ట్రంలో మంజూరైన రెండింటిలో ఒకటి ఆత్మకూరుకు వచ్చిందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆత్మకూరులో పలు అభివృద్ధి కార్యక్రమాలకు



రూ.29కోట్లు నిధులు మంజూరు చేశాయని ప్రకటించారు. ఆత్మకూరులో వందపడకల ఆస్పత్రిని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడానికి మంత్రి సత్యకుమార్ అంగీకరించారని అన్నారు. రెండు జాతీయ రహదారులను కలిపే ఆత్మకూరు - సోమశిల రోడ్డు, నెల్లూరుపాళెం - వింజమూరు, సంగం - కలిగిరి రోడ్లని అభివృద్ధి చేస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. రూ.25కోట్లతో ప్రతి పంచాయతీలో సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతుందని స్పష్టం చేశారు. రూ.85కోట్లతో విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు జరుగుతున్నాయని తెలిపారు. లిఫ్ట్ ఇరిగేషన్ సిస్టంలు పునర్నిర్మాణాలు జరుగుతాయని చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేసరికి ఏపీలో రూ.10,50,000 కోట్ల అప్పులున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వంలో స్థానిక సంస్థల నిధులు రూ.1200కోట్ల మేర స్వాహా చేశారని విమర్శించారు. ఎంపీటీసీలు, సర్పంచులను కూడా మోసం చేశారని ఆరోపించారు. ఎన్ని లక్షల కోట్ల అప్పులున్నా, మెరుగైన పాలన సాగిస్తామని ఉద్ఘాటించారు. NREGS, 15th ఫైనాన్స్ నిధులను రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఇస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు.

# వంశీని కలుస్తానని...

ఆయనపై కేసులు ఇంకా నిర్ధారణ కాలేదని చెప్పారు. ఆయనపై మోపిన అభియోగాలన్నీ అవాస్తవాలేనని అన్నారు. వంశీ వెన్ను నొప్పి, శ్వాసకోశ సమస్యతో బాధపడుతున్నారని... ఆయనను నేలమీద పడుకోబెట్టారని పంకజశ్రీ ఆవేదన వ్యక్తం చేశారు. బెడ్ కావాలని కోరుతామని చెప్పారు. అనారోగ్యంతో ఉన్న వంశీని... మెంటల్ గా టార్చర్ చేస్తున్నారని అన్నారు. వంశీ ఆరోగ్యం బాగుందని వైద్యులతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని మండిపడ్డారు. దీనిపై కోర్టుకు వెళతామని చెప్పారు. వైసీపీ అధినేత జగన్ తనకు ఫోన్ చేసి, ధైర్యం చెప్పారని తెలిపారు. వంశీని కలుస్తానని జగన్ చెప్పారని వెల్లడించారు. తమకు వైసీపీ అండగా ఉందని... లీగల్ టీమ్ ను కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. సత్యవర్ధన్ ను అదుపులోకి తీసుకుని మేజిస్ట్రేట్ ముందు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని పంకజశ్రీ ప్రశ్నించారు.

# వంశీని జగన్...



ఉందని... వారికంటే వంశీలాంటి రౌడీలు జగన్ కు ఎక్కువయ్యారా? అని ప్రశ్నించారు. దళిత యువకుడిని బెదిరించి సాక్ష్యాలను తారుమారు చేయడానికి వంశీ కుట్ర పన్నారని... ఇంతగా బరితెగించిన వ్యక్తిని జగన్ ఎలా సమర్థిస్తారని రామానాయుడు ప్రశ్నించారు. తప్పును ఖండించకపోగా... వెనకేసుకొస్తున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో జరిగిన అరాచకాలను పునరావృతం కానివ్వబోమని చెప్పారు. ఏపీ టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ... రాష్ట్రంలో రెడ్ బుక్ రాజ్యాంగం నడుస్తోందని జగన్ అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. టీడీపీ కార్యాలయంపై దాడి చేసిన వారి విషయంలో చట్ట ప్రకారం నడుచుకుంటున్నామని చెప్పారు. నేరగాళ్లను సమర్థిస్తున్న జగన్ నైజమేంటో బయటపడిందని అన్నారు. అధికారంలో లేకపోయినా దళితులను వైసీపీ వాళ్లు టార్గెట్ చేయడం దారుణమని చెప్పారు.

# కూటమి పాలనలో రైతులు...

చంద్రబాబు పగ పెంచుకున్నారని అన్నారు. గతంలో 14 ఏళ్లు సీఎంగా ఉన్న చంద్రబాబు 54 ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ పరం చేశారని దుయ్యబట్టారు. జగన్ తీసుకొచ్చిన రైతు భరోసా కేంద్రాలను చంద్రబాబు నిర్వీర్యం చేశారని విమర్శించారు. జగన్ కు పేరు వస్తుందనే ఇలాంటి కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. నెల్లూరులోని పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు మాటల్లో తప్ప చేతల్లో లేదని అన్నారు. మిర్చికి ధరలు లేక రైతులు నష్టపోతున్నారని కాకాణి ఆవేదన వ్యక్తం చేశారు. రూ. 6 వేల కోట్ల మేర మిర్చి రైతులు నష్టపోతున్నారని చెప్పారు. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం చోద్యం చూస్తోందని... రైతులు ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం అమలు చెయ్యకపోవడం వల్ల... రైతులు అప్పులు తెచ్చుకుని వ్యవసాయం చేస్తున్నారని చెప్పారు. రాబడి తగ్గడంతో రైతులు అప్పుల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

# టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి ...


చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని... కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని... అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా... సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

# ఈ తెలివితక్కువ కాంగ్రెస్ సర్కారుతో....



పడుతుంటే వేధింపులా?. బీఆర్ఎస్ ప్రభుత్వం రద్దుచేసిన నీటితీరువాను.. ఐదేళ్ల తరువాత ఇప్పుడు వసూళ్లకు తెగబడతారా??. తెలంగాణ రైతులంటే అంత అలుసైపోయారా?. ఓట్లనాడు ప్రేమ ఒలకబోసి గద్దెనెక్కాక నరకం చూపిస్తారా? 2 లక్షల రుణమాఫీ సక్కగ చేయని సన్నాసులు ఇంత దారుణానికి ఒడిగడతారా??. రైతు భరోసాకు సవాలక్ష ఆంక్షలు పెట్టి.. రైతన్నను సంక్షోభంలోకి నెట్టింది మీరు కాదా??. పెట్టుబడి సాయాన్ని ఎగ్గొట్టి.. మళ్లీ అప్పులపాలయ్యేలా చేసిన పాపం మీది కాదా కాదా!!. ఆత్మగౌరవంతో బతికే అన్నదాతలపై ఈ వరుస దాష్టీకాలేంటి?. మీరు చేసిన పాపాలకు బక్కచిక్కిన రైతులపై ఈ దుర్మార్గాలేంటి?. వ్యవసాయరంగంలో సంతోషం ఆనవాళ్లు చెరిపేసి.. సమైక్యరాష్ట్రంలో పీడించిన సంక్షోభం ఆనవాళ్లను తెలంగాణ నేలపై మళ్లీ తెస్తామంటే రైతాంగం సహించదు. సంఘటితంగా పోరాడుతది..! సీఎంకు బుద్ధి చెబుతది..!!" అంటూ ట్వీట్ చేశారు.

## జేఈఈ మెయిన్స్ లో .......
# ఉత్తమ ప్రతిభ కనపరిచిన జాహ్నవి



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 15: జేఈఈ మెయిన్స్ లో జాహ్నవి ఉత్తమ ప్రతిభ కనబరిచింది. కమతమూరు గ్రామానికి చెందిన వీకే బాలసుబ్రమణ్యం (రాము) కుమార్తె జాహ్నవి కుప్పం పబ్లిక్ స్కూల్ నందు ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు విద్యాభ్యాసం చేసింది. జేఈఈ మెయిన్స్ లో 82 శాతం ఉత్తీర్ణత సాధించినందుకు చైర్ పర్సన్ శాంతా నాగరాజ్, ప్రధానోపాధ్యాయులు దమయంతి, ఉపాధ్యాయులు విద్యార్థిని జాహ్నవిని అభినందించారు. పట్టుదలతో విద్యాభ్యాసం చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని జాహ్నవిని ఆశీర్వదించారు.

# కొత్తపేటలో సుజల స్రవంతి ప్లాంట్ పనిచేయని స్థితిలో .....
## నిరుపయోగంగా పడి ఉందని ఆవేదన వ్యక్తం స్థానికులు



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: కుప్పం పురపాలక సంఘం పరిధిలోని కొత్తపేటలోని సుజల స్రవంతి ప్లాంట్ ద్వారా 24గంటలు నీరు రావడంతో కొత్తపేట ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా పోయేది. అయితే సుమారు ఐదు నెలలు నుండి పనిచేయని స్థితిలో ఉన్న ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్, అధికారులు పట్టించుకోవడంతో కొత్తపేట ప్రజలు ఎన్టీఆర్ కాలనీలో ఉన్న వాటర్ ప్లాంట్ నుండి క్యాన్ ల ద్వారా నీరును తీసుకొచ్చి దాహం తీర్చుకుంటున్నారు. ఈ విషయంపై అధికారులు,నాయకులు కాలనీవాసుల కోసం ఎన్టీఆర్ సుజల స్రవంతి ప్లాంట్ మరమ్మతులు చేయించి త్రాగు నీరు అందించాలని వాపోయారు.

# అంబేద్కర్ భవన్ ప్రహరీ గోడ నిర్మాణ పనులను....
## ప్రారంభించిన టిడిపి నాయకులు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 15: కుప్పం పట్టణంలోని అంబేద్కర్ భవన్ ప్రహరీ నిర్మాణానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు చిత్తూరు జిల్లా ఎంపి దగ్గుమల్ల ప్రసాద్ రావు, ఎంపి నిధుల నుండి 13 లక్షల రూపాయలు మంజూరు చేసిన సందర్భంగా కుప్పం నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు సుబ్బు, కుప్పం పట్టణ టిడిపి అధ్యక్షులు రాజ్ కుమార్, శెట్టిపల్లి సర్పంచ్ భర్త ఎల్లప్ప, శాంతిపురం దళిత నాయకులు కందస్వామి, విక్టరీ బోర్డింగ్ పాఠశాల స్పందన్, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటి సభ్యులు కన్నన్, పరంసముద్రం మురుగేష్, బాబూనగర్ గణేష్ తదితరులు అంబేద్కర్ భవన్ వద్దకు చేరుకొని ప్రహరీ గోడ నిర్మాణపు పనులు ప్రారంభించ్చారు.

# మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: సాయి మాతా సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జిల్లా అందత్వ నివారణ సంస్థ సహకారంతో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి వారిచే ఆదివారం అనగా రేపు ప్రభుత్వ బాలుర హైస్కూల్ నందు మెగా ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడును.ఈ వైద్య శిబిరం నందు కంటికి సంబంధించిన అన్ని సమస్యలకు పరీక్షల తోపాటు చికిత్సలు ఉచితంగా అంద జేయబడును అదేవిధంగా కంటిలో పొర ఉన్నవారికి శస్త్ర చికిత్సలు నిర్వహించి ఉచితంగా కంటిలో లెన్స్ ను అమర్చబడును కావున కంటి రోగులు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.?

## అక్రమ మద్యాన్ని తరలిస్తున్న.....
# వ్యక్తులను అరెస్ట్ చేసిన పోలీసులు

గుడుపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: కుప్పం నియోజకవర్గం,గుడుపల్లి మండల పరిధిలో అక్రమ మద్యాన్ని తరలిస్తున్న ముగ్గురు యువకులు అరెస్ట్,శనివారం రోజు ఉదయం కర్నాటక రాష్ట్రం బిసానత్తం వైన్ షాపుల నుండీ అక్రమంగాతరలిస్తున్న సుమారు 27 వేల రూపాయిలు విలువ చేసే కర్నాటక మద్యం మరియు లక్ష రూపాయిలు విలువ చేసే రెండు మోటార్ సైకల్లను స్వాధీనం, అక్రమ మద్యాన్ని తరలిస్తున్న గుడుపల్లి మండలం, కనమనపల్లి గ్రామానికి చెందిన 1) ఆర్. సూర్యప్రకాష్, వయసు 27 సం.లు, %బా/శీ% రామచంద్రప్ప, 2) ఆర్. రాజశేఖర్,వయస్సు. 30 సం.లు, తండ్రి పేరు. రామచంద్రప్ప, 3) కె. సత్యవేలు, వయస్సు. 29 సం.లు, తండ్రి పేరు.కుట్టి అనువారిని గుడుపల్లి ఎస్సై డి. శ్రీనివాసులు తన సిబ్బందితో కలసి అరెస్ట్ చేయడమైనది.ఆర్.సూర్యప్రకాష్ ఇదివరకే గుడుపల్లి, కుప్పం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో అక్రమ మద్యాన్నితర్లిస్తున్నాడని పలు కేసులు కలిగి కోర్టుకు హాజరవు తున్నాడు. ఆర్. రాజశేఖర్ అనునతను గతములో గుడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో అక్రమ మద్యాన్ని తర్లిస్తున్నాడని కేసు ఉన్నది, కె. సత్యవేలు కు కర్నాటక రాష్ట్రం బంగారు పేట పిఎస్, రాళ్ల బూదుగూరు, కుప్పం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధి లలో అక్రమ మద్యాన్ని తర్లిస్తున్నా డని కేసులు కలిగి ఉన్నాడని పోలీసు వారు తెలియజేశారు.




# శ్రీసిటీలో వేడుకగా పుస్తకావిష్కరణ సభ





శ్రీ సిటీ,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 15: శేషాచల కొండకోనల్లో, సముద్రం, శ్రీగంధం పుస్తకాల ఆవిష్కరణ రచయితలు భూమన్, శ్రీనివాసులురెడ్డి కి విమర్శకులు, పుస్తక ప్రియుల ప్రశంసలు శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ఆధ్వర్యంలో శనివారం శ్రీసిటీ బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమం ప్రఖ్యాత రచయితలు, సాహిత్య విశ్లేషకులు, పుస్తక ప్రియులతో వేడుకగా సాగింది. ఇందులో ప్రముఖ పర్వతారోహకుడు, రచయిత, వక్త భూమన్ రచించిన శేషాచల కొండకోనల్లో పుస్తకాన్ని శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆవిష్కరించగా, డా. కనుపూరు శ్రీనివాసులు రెడ్డి రచించిన సముద్రం శ్రీగంధం అనే రెండు తెలుగు కథా సంపుటాలను డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, సన్నారెడ్డి రాజగోపాలరెడ్డి విడుదల చేశారు. రచయిత భూమన్ తన స్వీయ అనుభవాలతో శేషాచల కొండల అందం మరియు ఆధ్యాత్మిక సారాన్ని వివరిస్తూ 'శేషాచల కొండకోనల్లో' పుస్తకాన్ని అద్భు తంగా తీర్చిదిద్దారు. తన ప్రకృతి ప్రయాణా న్ని కళ్ళకు కట్టేలా దృశ్యరూపంలో పొందు పరిచారు. పాఠకులను ప్రకృతి ప్రేమికులు గా, ట్రెక్కింగ్ పట్ల ఆసక్తిని పెంచేలా పుస్త కాన్ని రచించారు. రైతులు, స్త్రీలు, మానవ సంబంధిత పలు అంశాలను లోతుగా స్పృశిస్తూ చిన్న చిన్న కథా సంపుటాలను రచయిత శ్రీనివాసులురెడ్డి తన సముద్రం, శ్రీగంధం పుస్తకాలలో చక్కగా పొందు పరిచారు.సాహిత్యం నాగరికతకు ఆత్మగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తరాలను తీర్చిదిద్దే స్ఫూర్తినిచ్చే కథల ద్వారా ఇది ముందుకు సాగుతుందన్నారు. సాహిత్య ప్రాభవాన్ని పెంపొందించ డానికి శ్రీసిటీ కట్టుబడి ఉందన్నారు. తెలుగు సాహి త్యాన్ని ప్రోత్సహిం చడంలో శ్రీవాణి నిబద్ధతను ఈ పుస్తకావిష్కరణ కార్యక్రమం పునరుద్ఘాటిస్తుందని ఆయన పేర్కొన్నారు. డా.రవీంద్ర సన్నారెడ్డి చేతుల మీదుగా పుస్తకావిష్కరణ జరగడం తాను గౌరవప్రదంగా భావిస్తున్నానని రచయిత భూమన్ అన్నారు. శ్రీసిటీలో విజ్ఞానం, సాంస్కృతిక వృద్ధిని పెంపొందించాలనే ఆయన దృష్టికి సరితూగే రీతిలోనే ప్రకృతి, మానవ సంబంధా లను స్పృశించే అంశా లతో తన పుస్తక సారాంశం ముడిపడి ఉంద న్నారు. రచయిత డా.కనుపూరు శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ, కథ అంటే కేవలం పదాల సమాహారమే కాదు జీవిత ప్రతిరూపం అని వ్యాఖ్యానించారు. ఈ కథలను పాఠకులకు చేరువ చేయడంలో శ్రీసిటీ-శ్రీవాణి సహకారం అభినందనీయ మన్నారు.సాహిత్యాభివృద్ధికి డా.రవీంద్ర సన్నారెడ్డి చేస్తున్న కృషిని కొనియాడారు. పుస్తకావిష్కరణ అనంతరం ప్రముఖ సాహిత్య విమర్శకులు డా.ఆర్.ఎం. ఉమామహేశ్వరరావు, ప్రొఫెసర్ పేటశ్రీ, జింకా నాగరాజు, డాక్టర్ పెల్లకూరు జయప్రద, డాక్టర్ పెరుగు రామకృష్ణ, రచనల సాహిత్య ప్రాముఖ్యత, కథన శైలి, ఇతివృత్త సంపన్నతపై తమ అవగాహనా దృక్పథాన్ని పంచుకున్నారు. సమకాలీన తెలుగు సాహిత్యంపై పుస్తకాల ప్రభావం, రచయితల విలక్షణమైన కథాకథన శైలి, కథనాలలోని భావోద్వేగ తాత్విక సమ్మేళనం, నేటి సమాజంలో ఇతివృత్తాల ప్రాముఖ్యతను వివరించారు. శ్రీకృష్ణ దేవరాయ యూనివర్సిటీ (ఎస్కేయూ) మాజీ వైస్‌ఛాన్సలర్ ప్రొఫెసర్ పి.కుసుమ కుమారి ప్రసంగిస్తూ రచయితలను అభినందించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి, సూళూరుపేట, శ్రీసిటీ ప్రాంతానికి చెందిన సాహిత్యాభిమానులు, పుస్తకప్రియులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.....
# స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహణ

వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్రలో భాగంగా మూడవ శనివారం నాడు డాక్టర్ వైయస్సార్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరిసరాల పరిశుభ్రత మరియు పచ్చదన పెంపుదల కార్యక్రమమును చేపట్టడమైనది. ఇందులో భాగంగా కళాశాల ఆవరణ, కళాశాల ప్రయోగశాలను విద్యార్థులు శుభ్రపరచడమైనది.కళాశాల ఆవరణలో బూజు దులిపి, ఆవరణలను తరగతి గదులను పూర్తిగా శు భ్రపరచడమైనది. పచ్చదన పెంపుదలలో భాగంగా కళాశాల ఆవరణలలో మొక్కలను నాటడం మరియు కార్యాలయంలో ఇండోర్ మొక్కలను పెంచడం వంటి కార్యక్రమాలను చేపట్టారు. విద్యార్థులను పరిసరాల శుభ్రత విషయంలో ముందుండాలని కళాశాల ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. అన్నపూర్ణ శారద,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సి.మంగళ గౌరీ, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ పి. వెంకటేష్ మరియు ఇతర అధ్యాపక అధ్యాపకేత్ర బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని స్వర్ణాంధ్ర-స్వచ్ఛ్ ఆంధ్ర కు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.




## మహిళలకు ముగిసిన శిక్షణ కార్యక్రమంలో....
# ధ్రువపత్రాలను పంపిణీ చేసిన టిడిపి నాయకులు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఫిబ్రవరి 15: కుప్పం పట్టణం కడా కార్యాలయంలో అలీప్ సంస్థ ప్రత్యేకంగా మహిళలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం శనివారం నాడు ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీఎస్ఆర్టీసీ ఉపాధ్యక్షులు పిఎస్ మునిరత్నం, టిటిడి పాలకమండలి సభ్యులు శాంతారామ్ విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా సాధికారతకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమిస్తున్నట్టు తెలిపారు. ప్రతినిత్యం మహిళల అభివృద్ధి కోసం ఆలోచిస్తూ వినూత్న పథకాలను ప్రవేశపెట్టడంతో పాటు, ప్రతి రంగంలోనూ మహిళలకు ప్రాధాన్యం కల్పిస్తున్నారని, ఇందులో భాగంగానే కుప్పం నియోజకవర్గ పరిధిలో మహిళ పారిశ్రామిక తోడ్పాటులో భాగంగా ఔత్సాహిక మహిళలకు పారిశ్రామిక రంగంపై శిక్షణ కార్యక్రమాన్ని అందించినట్టు తెలిపారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు ధ్రువపత్రాలను పంపిణీ చేశారు.

# సాధిద్దాం స్వర్ణ కుప్పం స్వచ్ఛ కుప్పం



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: కుప్పం పట్టణంలో స్వచ్ఛ కుప్పం కార్యక్రమాన్ని పురపాలక సంఘం కమిషనర్ శ్రీనివాసరావు నిర్వహించారు. పట్టణంలోని 19 వ వార్డు పరిధిలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము పాల్గొనగా, కొత్తపేట నేతాజీ రోడ్డులో జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తపేట నేతాజీ రోడ్డు పరిధిలో డ్రైనేజీ పూడిక తీయడం, రోడ్లు ఉడ్చడం వంటి పనులను పారిశుధ్య కార్మికులు నిర్వహించగా,వాటిని కన్నన్ పరిశీలించారు. 19వ వార్డు పరిధిలో స్వయంగా పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ చెత్త చెదారం శు భ్రపరచడం వంటి పనులను చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని పిలుపునిచ్చినట్టు తెలిపారు. ఆయన ఆదేశాల మేరకు స్వచ్ఛ కుప్పం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, అలాగే ముఖ్యమంత్రి నాయకత్వంలో, ఆయన ఆదేశాల మేరకు పని చేస్తూ బాబు కలలు కంటున్న స్వర్ణ కుప్పం సాధించడానికి శక్తి వంచన లేకుండా పని చేస్తామని తెలిపారు. చివరగా కార్యక్రమంలో పాల్గొన్న వారు స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బొమ్మయ్యపల్లి జగనన్న కాలనీ రోడ్లకు మోక్షం....
# గ్రామాల అభివృద్ధి నా లక్ష్యం.. సర్పంచ్ గోవింద్



ఎస్ ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి15: బొమ్మయ్యపల్లి పంచాయతీ జగనన్న కాలనీ రోడ్లకు ఇరువైపులా ముళ్ళ కంపలు. చెత్తాచెదారంతో పేరుకుపోవడంతో జగనన్న కాలనీ లో నివాసముంటున్న గ్రామ ప్రజలు బొమ్మయపల్లి సర్పంచ్ గోవిందు దృష్టికి తీసుకువెళ్లడంతో సర్పంచ్ గోవింద వెంటనే జగనన్న కాలనీలో కంపలు చెత్త చెదారం అన్నిటిని జెసిబి ద్వారా శుభ్రపరిచారు. అలాగే జగనన్న కాలనీలో పారిశు ధ్యం అధ్వానంగా ఉండడంతో పారిశుధ్యన్ని శుభ్రపరిచి బ్లీచింగ్ పౌడర్ చల్లిరు.. జగనన్న కాలనీలో ప్రజాసౌకర్యాలను కల్పించడంతో జగనన్న కాలనీ ప్రజలు సర్పంచ్ గోవిందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. బొమ్మయపల్లి పంచాయతీలో ఉన్న గ్రామాల అభివృద్ధి పరచడమే నా లక్ష్యమని సర్పంచ్ గోవింద్ తెలిపారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో పాల్గొన్న....
# ఆర్టీసీ అధికారులు సిబ్బంది



పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: పలమనేరు: ఆర్టీసి బస్టాండ్లో శనివారం ఆర్టీసీ సిబ్బందిచే స్వచ్ఛంద్ర -స్వచ్ఛ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునివ్వడంతో ఆర్టీసీ అధికారులు ఈరోజు ఆర్టీసి బస్టాండ్ పరిధిలోని చెత్తకుప్పలను శుభ్రపరిచారు. కార్యక్రమంలో ఆర్టీసి డిపో మేనేజర్ టి.కే.స్వామి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.




# పారిశుద్ధ్య నిర్వహణకు...... స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పంచాయతీ అధికారులు..



వెదురు కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: పచ్చికాపల్లం గ్రామ పంచాయతీ నందలి ఎస్ డబ్ల్యూ పిసి నందు శుభ్రం చేయడం, చదును చేయడం జరిగింది.ప్రధాన రహదారికి మరియు అంతర్గత రహదారులకు ఇరువైపులా ఉన్న చెత్త కుప్పలను పేడ దిబ్బలను తొలగించడం జరిగింది.ఈ ప్రత్యేక డ్రైవ్ నందు వెదురుకుప్పం మండలం పంచాయతీ రాజ్ %ఉ% గ్రామీణ అభివృద్ధి విస్తరణ అధికారి ఎల్.పురుషోత్తం, పచ్చికాపల్లం సర్పంచ్ కుమారి వెంకటముని, పంచాయతీ కార్యదర్శి మధు తదితరులు పాల్గొనడం జరిగినది.

## శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి......
# మహా కుంభాభిషేకం

ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: ఎస్ఆర్ పురం మండలం దిగువ మంగుంట గ్రామం లో నూతనంగా నిర్మించిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి దేవాలయం లో మహా కుంభాభిషేక మహోత్సవము శనివారం ఆదివారం సోమవారం వరకు శ్రీకృష్ణ స్వామి విగ్రహ ప్రతిష్ట మహా కుంభాభిషేక నిర్వహిస్తారు అని దిగువ మంగుంట గ్రామస్తులు తెలిపారు ఈ మహా కుంభాభిషేక మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామస్తులు మహా కుంభాభిషేకంలో పాల్గొనాలని గ్రామస్తులు తెలిపారు ప్రతిరోజు శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ దేవాలయం నందు ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహిస్తారు మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాట్లు చేశారని గ్రామస్తులు తెలిపారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



వెదురుకుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: వెదురుకుప్పం మండల పెరుమాళ్ళపల్లి పంచాయతీలో శనివారం రోజు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల ఎంపీడీవో,ఈవో పి ఆర్ డి ,స్థానిక సర్పంచ్ సెక్రటరీ సచివాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో సచివాలయం వద్ద పూల మొక్కలు నాటడం స్కూల్ వద్ద చెత్త క్లీనింగ్ చేశారు, ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### శాంతిపురం మండలంలో ఘోరం ఘటన..

## భార్యను హతమార్చిన భర్త



కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం మాదపల్లి గ్రామంలో భార్యను హతమార్చిన భర్త. మద్యానికి భార్య మంగమ్మ డబ్బులు ఇవ్వలేదనే భర్త మునుస్వామి రాడ్డుతో దాడి చేసి భార్యను హతమార్చినట్లు సమాచారం. భర్త మునిస్వామి హత్య చేసినట్లు పేర్కొన్న మృతురాలి సోదరుడు ఆనంద్. మునస్వామినీ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్న మంగమ్మ బంధువులు. మూర్తిదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు. మునస్వామిని అరెస్టు చేసిన రాళ్లబుదుగురు పోలీసులు పూర్తి వివరాలు పోలీస్ దర్యాప్తులో తెలియాల్సింది.

### మున్సిపల్ కమిషనర్ కు కృతజ్ఞతలు....

## తెలిపిన కొత్తపేట వాసులు



కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: కుప్పం, కొత్త పేట, నేతాజీ రోడ్,13 వార్డ్,15 వార్డ్ లోని వినాయక గుడి నుండి మార్కెట్ కాంప్లెక్స్ వరకు డ్రైనేజ్ నిండా చెత్త, చదరాలు పేరుకుపోవడంతో మురికి నీళ్లు రోడ్ మీద ప్రవహించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గమనించన కొత్త పేట ఇంచార్జ్ (అప్పు) ముఖేష్ మునిసిపల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడంతో. వెంటనే స్పందించి పారిశుద్ధ్య పనులను చేపట్టడం జరిగింది. వెంటనే స్పందించి పారిశుద్ధ్య పనులను చేపట్టిన మున్సిపల్ కమిషనర్ మరియు కొత్తపేట ఇన్చార్జ్ ముఖేష్ కి కొత్తపేట ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇంచార్జ్ ఎం. కె.మణి, వరదరాజులు, మహేష్ , మోహన్,జయలక్ష్మి,మగి 15 వార్డ్ అధ్యక్షులు సుకుమార్,నాటారు కృష్ణన్,బూత్ ఇంచార్జి సుజి, పురుషోత్తం,వాటర్ మెన్ భరత్, మరియు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎస్సై మల్లికార్జున్ సేవలు....

## అభినందినీయం

వరదయ్యపాలెం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: అనాధ మతదేహానికి ఘన నివాళులు అర్పించిన ఎస్సై సత్యవేడు నియోజక వర్గం వరదయ్యపాలెం మండలం ఎస్సై మల్లికార్జున్ ఆదేశాల మేరకు వరదయ్య పాలెం మండలంలోని స్థానిక బస్టాండు సమీపంలో గురువారం ఓ గుర్తుతెలియని వ్యక్తి మద్యం మత్తులో దాటుతూ ప్రమాద వశాత్తు అటుగా వెళుతున్న లారీ ఢీకొ నడంతో అతను తీవ్రగాయాల పాలైనాడు ఆసుపత్రికి తరలించి మెరుగైన సేవలు అందించినప్పటికీ వ్యక్తి మృతి చెందాడు. మృతుని ఆచూకీ లభ్యం పోవడంతో ఎస్సై మల్లికార్జున్ సార్ అనాధగా గుర్తించారు అంత్యక్రియలు సైతం తన సిబ్బంది రైటర్ సాయిబాబా సార్ హరి సార్ పాల్గొని మానవత్వాన్ని చాటుకున్నారు. వరదయ్యపాలెం మండల ప్రజలు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాల పంపిణీ

వరదయ్యపాలెం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: వరదయ్యపాలెం మండలం తాసిల్దార్ కార్యాలయంలో పట్టాల పంపిణీ మంజూర్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సత్యవేడునియోజకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ పేద ప్రజలకు ఇల్లు లేనివారికి ఇళ్ల పట్టాలు ఇంటి స్థలాలు ఉన్నవారికి ప్రొజెక్టర్ సర్టిఫికెట్ పేద ప్రజలకు అందే విధంగా అధికారుల సమక్షంలో కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో ప్రజలకి మంచి జరగాలి గ్రామ భవిష్యత్తు అభివృద్ధి చెందాలి అంటూ ఆదిమూలం అన్న అధికార సమక్షంలో ప్రజల సమక్షంలో కూటమి ప్రభుత్వ నాయకుల సమక్షంలో మొదటిగా ఎమ్మెల్యే మాట నిజం రెండవదిగా ఎమ్మెల్యే సేవ నిజం ప్రజల సమక్షంలో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయాలంటే మండల నాయకులు అధికారులు సన్నిహితంగా ఉండి ప్రజలకు ఏ విధంగా మంచి చేయాలని మన ఆలోచనలో ముందు కదలలే తప్ప మన హృదయాల్లో ఎలాంటి కల్మషం లేకుండా



ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను ప్రతి పేద ప్రజలకు అందించే విధంగా ప్రతి పేద ప్రజలకు ఇల్లు పట్టాలు ఏ విధంగా ఇది జరగాలంటే అధికారులు నాయకులు ఒకే తాటిపై నడిచి పరీక్షించి పేద ప్రజలకు మంచి చేస్తుంటే ఇటు ప్రభుత్వానికి కూడా మంచి పేరు వస్తుంది ప్రతి ఒక్కరూ గమనించవలసిన నాయకులు ప్రతినిధులు అధికార యంత్రాంగం సమైక్యంగా మండలాల్లో కూర్చొని నిర్ణయం తీసుకుంటే మండల భవిష్యత్తు బాగుంటది గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలియపరిచారు ఎమ్మెల్యే మండల నాయకులు ఒకే తాటిపై నడిచినట్లయితే ఏడు మండలాలకు సంబంధించిన నాయకులకు శాసనసభ్యులు నేను ప్రజలకు మంచి చేసినవారిగా ప్రజలకు నాయకులకు అందుబాటులో ఉంటా ఆయన తెలియజేశారు.

# రోడ్డు భద్రతా నియమాలను పాటిద్దాం.

### విలువైన ప్రాణాలను కాపాడుకుందాం

### చిత్తూరు ఎంపీ, దగ్గుమళ్ళ.. ఎమ్మెల్యేలు గురజాల,.. మురళీ మోహన్

### రోడ్ సేఫ్టీ పై యువతకు అవగాహన కల్పించిన ప్రజా ప్రతినిధులు

చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: రోడ్డు భద్రతా నియమాలను పాటించి, విలువైన ప్రాణాలను కాపాడుకుందామని యువతకు సూచించారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్. రోడ్డు భద్రతా మాసోత్సవాల ముగింపు సమావేశాలను శనివారం చిత్తూరు నియోజకవర్గంలోని మురకంబట్టు వద్ద ఉన్న ఎస్వీ సిఈటి కళాశాలలో నిర్వ హించారు.ఈ రోడ్డు భద్రత మాసోత్సవాల అవగాహన కార్యక్రమానికి చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, పూతలపట్టు ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్,చుడా ఛైర్పర్సన్ కఠారి హేమలత అతిథులుగా హాజరై.., రోడ్డు సేఫ్టీ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ ప్రమాదల వల్ల ఎన్నో కుటుంబాలు నష్ట పోయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్లే ప్రభుత్వం రోడ్డు భద్రతా వారోత్సవాలకు శ్రీకారం చుట్టి, రోడ్ సేఫ్టీ పై అవగాహన కల్పిస్తోందన్నారు. ఈ విషయాన్ని యువత దృష్టిలో ఉంచుకొని,




రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ.., రోడ్డు ప్రమాదాలకు దూరం కావాలని వారు సూచించారు. మన భద్రతే కుటుంబ భద్రత అని హితబోధ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, ఎస్ వి సి ఈ టి కళాశాల ప్రిన్సిపాల్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి..పనితీరు.., సేవకు.....

## పట్టంకట్టిన కేంద్ర ప్రభుత్వం

### జాతీయ కమిటీల్లో సభ్యునిగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళకు అరుదైన అవకాశం సర్వత్రా హర్షం



చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: ఆయన రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి.., అంతకంటే చిత్తూరు పార్లమెంటు సభ్యులు గా ప్రజాసేవ చేస్తున్న ప్రజా ప్రతినిధి.., సేవ కు ప్రతిరూపం..,విలువలకు మారుపేరు.., సౌమ్యులైన ఆయనే చిత్తూరు ఎంపీ దగ్గ మళ్ళ ప్రసాదరావు. కర్తవ్యం నిర్వహణలో చిత్తశుద్ధితో వ్యవహరించే ఆయన్ను జాతీ యస్థాయిలో పలు పదవులు వరించాయి. ప్రసాదరావు పనితీరును, సేవను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం నేషనల్ కమిటీల్లో సభ్య నిగా ఎంపిక చేసి, గురుతర బాధ్యతను చిత్తూరు ఎంపీ పై పెట్టింది. తాజాగా జాతీయ ఇన్కమ్ టాక్స్ బిల్లు సెలెక్టెడ్ కమిటీలో పనిచేసే అవకాశం కల్పించింది. ఇదంతా ఒక ఎత్తైతే.. ప్రసాదరావు సామ ర్థ్యాన్ని ఎప్పుడో గుర్తించిన ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్తూరు పార్లమెంటు అభ్యర్థిగా బరిలో దింపి .., 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో గెలిపించారు. ఏపీ సీఎం చంద్రబాబు అందించిన ప్రోత్సాహం తో రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి ప్రసాద రావు.., లోక్ సభలో చిత్తూరు ఎంపీగా ప్రమాణస్వీకారం చేసి, అధినేత నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు.., కూటమి ఎంపీల సమన్వయంతో ఆంధ్ర ప్రదేశ్ విభజన చట్టం హామీలు, రాష్ట్ర హక్కులు ప్రయోజనాల కోసం.. ఏపీ వాణిని పార్లమెంటులో వినిపించి ఫలితా లను రాబడుతున్నారు.అలాగే తనను అధిక మెజారిటీతో గెలిపించిన చిత్తూరు పార్లమెంటు నియోజకవర్గ ప్రజల నమ్మ కాన్ని వమ్ము కానివ్వకుండా ఏడు నియో జకవర్గాల ఎమ్మెల్యేలు, అధికారులు, ప్రజల సమన్వయంతో ప్రజాసంక్షేమం, ఉమ్మడి జిల్లాల ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో ... చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా, తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్గా ఉన్న దగ్గుమళ్ళ ప్రసాదరావు పరిపాలన దక్షతను, ప్రతిభను, నైపుణ్యాన్ని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం..., ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో.., జాతీయ కమిటీలలో సభ్యునిగా ఎంపిక చేసింది. సుమారు ఐదు కేంద్ర కమిటీలలో మెంబర్గా స్థానం కల్పించి.., ఆయన పరిపాలన అనుభవాన్ని దేశ సేవకు వినియోగించా లని సంకల్పించింది. జాతీయ ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీ సభ్యులు, జాతీయ ఫార్మా ఎరువులు మరియు రసాయనాల స్టాండింగ్ కమిటీ సభ్యులు, జాతీయ సోషల్ జస్టిస్ అండ్ ఉమెన్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖలో కన్సల్టేటివ్ కమిటీ సభ్యులుగా.., కొత్తగా ప్రవేశపెట్టిన ఆదాయ పన్ను బిల్లు ఎంపిక కమిటీలో సభ్యునిగా.., కేంద్ర రైల్వే కన్సల్టేటివ్ కమిటీలలో పనిచేసే అవకాశాన్ని కల్పిం చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు పార్లమెంటు సభ్యుడైన దగ్గుమళ్ళ ప్రసాదరావు ..,ఐదు జాతీయ కమీటీలలో పనిచేసి అరుదైన అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. తెలుగు జాతి కీర్తిని ఇనుమడింపజేసారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కలలను సాకారం చేసే దిశగా తన కర్తవ్యాన్ని చిత్తశుద్ధితో నిర్వర్తిస్తున్నారు. కష్టేఫలి అనే నానుడికి సార్థకత చేకూర్చారు.

### కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు ......

# అందించేలా అధికారులు సమన్వయం తో పని చేయండి

### కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లా సమగ్ర అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

### ఎం ఎస్ ఎం ఈ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టండి

### చిత్తూరు ఎంపి దగ్గుమళ్ళ ప్రసాదరావు- జిల్లాలో నరేగా ద్వారా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నాం

### కేంద్ర ప్రభుత్వం ద్వారా అందే నిధులను సకాలం లో వెచ్చిస్తూ అర్హులకు లబ్ధి చేకూరుస్తున్నాం

### రానున్న వేసవి లో తాగునీటి సమస్య లేకుండా నిర్దిష్టమైన ప్రాణాళికతో ముందుకు వెళుతున్నాం

### వ్యవసాయ ఉద్యాన పశు సంవర్ధక శాఖల అధికారులు ఎక్కువగా ప్రతిపాదనలతో కూడిన ప్రాజెక్టు లను సిద్ధం చేయండి

### ప్రతి శాఖకు కేటాయించిన లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయండి: జిల్లా కలెక్టర్ సుమత్ కుమార్

చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఫిబ్రవరి 15: జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించేలా అధికారులు సమన్వయం తో పని చేయాలని జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రతిపాదనలను సిద్ధం చేయాలని చిత్తూరు పార్లమెంట్ సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద్ రావ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నందు చిత్తూరు జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అధ్యక్షతన జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా జిల్లా అభివృద్ధికి కావలసిన నిధుల మంజూరుకు జిల్లా కలెక్టర్ ద్వారా ప్రతిపాదనలు పంపాలని, ప్రతిపాదనలు క్షుణ్ణంగా, శాస్త్రీయంగా తయారు చేయాలన్నారు. వ్యవసాయ, పశు సంవర్ధక, ఉద్యాన శాఖలు, రోడ్ల నిర్మాణం, వైద్య రంగాలకు సంబంధించి ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రభుత్వం నుండి అందిన నిధులను సకాలంలో సద్వినియోగం చేసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ ద్వారా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు చర్యలు చేపట్టాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల పెంపు పై అధికారులు దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలో అవసరాల మేరకు నిధులు రాబట్టడానికి జిల్లా యంత్రాంగం ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉపాధి హామీ పథకం కింద మంజూరు చేసే పథకాల ద్వారా దారిద్ర్య రేఖకు దిగువనున్న వారు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలలో రిజర్వేషన్ మేరకు అర్హుల ఎంపిక పక్కాగా చేయాలని తెలిపారు. ఇప్పటికే ఎస్సి, ఎస్టి హ్యాబిటేషన్ లలో అమలవుతున్న అభివృద్ధి పథకాలను వేగవంతంగా నిర్ణీత గడువులోపు పూర్తి చేసేలా సంబంధిత అధికారులు పని చేయాలన్నారు. జల్ జీవన్ మిషన్ అమలు పై సమీక్షించి రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని గ్రామాలలో నీటి సమస్య లేకుండా చర్యలు చేపట్టాలని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో మామిడితో ఇతర ఉద్యాన పంటల సాగుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద కేంద్ర ప్రభుత్వం అందించే నిధులను సకాలంలో సద్వినియోగం చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా దాదాపు 65 పథకాలు అమలవుతు న్నాయని, ఈ పథకాల ద్వారా లబ్ధి పొందేలా అందరూ కలసి పని చేయాలని తెలిపారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పథకం ద్వారా సరసమైన ధరలకు నాణ్యమైన మందులను అందుబాటులో ఉండేలా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే కాన్సర్ స్క్రీనింగ్ ప్రక్రియను వేగవంతంగా చేపడుతున్నామని తద్వారా కాన్సర్ వ్యాధిగ్రస్తులకు వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలన్నారు. విద్యాశాఖకు సంబంధించి మెరుగైన విద్యను విద్యార్థులకు అందించేలా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ నరేగా ద్వారా 90 లక్షల పని దినాలు లక్ష్యంగా పెట్టుకుని 75 లక్షల పని దినాలు కల్పించడం జరిగిందని, మెటీరియల్ కాంపోనెంట్ కింద రూ.150 కోట్లు మంజూరు చేశామని, ఇందులో రోడ్డు నిర్మాణాలకు సంబంధించి 1600 పనులకు గానూ రూ.100 కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. పుంగనూరు నియోజకవర్గానికి సంబంధించి చెరువుల నిర్మాణం, పైప్ లైన్ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. జిల్లాలో రెండు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, ఈ నియోజకవర్గాలలో సిసి రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని పంచాయతీరాజ్ శాఖను ఆదేశించామని తెలిపారు. రానున్న 10 రోజులలో ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుని రోడ్డు నిర్మాణానికి సంబంధించి అంచనాలు తయారు చేయడం జరుగుతుందన్నారు. వ్యవసాయరంగ అభివృద్ధికి రాష్ట్రీయ కృషి విజ్ఞాన్ యోజన, ఎం ఐ డి ఎస్, మైక్రో ఇరిగేషన్ ద్వారా చేయూత అందిస్తున్నామన్నారు. మ్యాంగో బోర్డు, కుప్పంలో కేంద్రీయ విద్యాలయం మరియు సెంటర్ ఫర్ సెరికల్చర్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వానికి డిపిఆర్ లు పంపడం జరిగిందన్నారు. నేషనల్ హెల్త్ మిషన్ కింద రూ.3.50 కోట్ల నిధులు రావడం జరిగిందని, ప్రజారోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఎంపి ల్యాడ్స్ కింద రూ.5 కోట్లు మంజూరు కాగా, 60 శాతం పనులు పూర్తి చేశామని, బిల్లులు చెల్లింపు జరుగుతున్నదన్నారు. జిల్లాకు సంబంధించి సిసి రోడ్లు, కాంపౌండ్ వాల్స్, ఓవర్ హెడ్ ట్యాంక్స్ నిర్మాణాలు, తాగునీటి సౌకర్యాల పనుల ప్రగతి పై ప్రతి నెలా సమీక్షించడం జరుగుతున్నదన్నారు. ఎస్.సి, బి.సి కార్పొరేషన్ ల ద్వారా ప్రభుత్వం సబ్సిడీ పై ఋణ సౌకర్యం కల్పిస్తున్నదని, బి.సి కార్పొరేషన్ ద్వారా రూ.30 కోట్లు, ఎస్.సి కార్పొరేషన్ల ద్వారా రూ.15కోట్లు సబ్సిడీ రూపంలో ప్రభుత్వం అందిస్తున్నదని, బి.సి కార్పొరేషన్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదని, ఎస్.సి కార్పొరేషన్ల ద్వారా రుణాల మంజూరుకు త్వరలో ఆన్ లైన్ పోర్టల్ ప్రారంభం కానున్నదన్నారు. నరేగా నిధుల ద్వారా క్రీడాభివృద్ధికి సంబంధించి ప్రతి పాఠశాలలో ఫుట్ బాల్, వాలీ బాల్ కోర్టులు, పాఠశాల మౌలిక వసతుల ఏర్పాటు, శ్మశానాలలో వసతులు ఏర్పాటు, సిసి రోడ్ల నిర్మాణానికి, అంగన్వాడీ భవనం, మరుగుదొడ్ల ఏర్పాటుకు చర్యలు చేపడుతు న్నామన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఎంపి ల్యాడ్స్ నిధుల వినియోగం, నరేగా, ఉద్యాన శాఖ, పరిశ్రమల శాఖ, వివిధ కార్పొరేషన్ ఋణాలు, విద్య, వైద్య, ఆహార భద్రత, ఇతర సంబంధిత శాఖల పై సమీక్ష నిర్వహించారు.ఈసమావేశమునకు జిల్లా అధికారులు జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు, పిఆర్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్ ఈ లు చంద్రశేఖర్ రెడ్డి, విజయ్ కుమార్, డ్వామా, హౌసింగ్ పిడి లు రవి కుమార్, గోపాల్ నాయక్, డి ఈ ఓ వరలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసి వెంకటరమణ, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీదేవి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన, పశుసంవర్ధక శాఖల అధికారులు మురళీ కృష్ణ, మధుసూదన్ రెడ్డి, డాక్టర్ ప్రభాకర్, సీపీఓ సాంబశివా రెడ్డి, ఎల్డిఎం హరీష్, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేశ్వరి, డిఎస్ఓ శంకరన్, డిఎం అండ్ హెచ్ఓ డా.సుధారాణి, చిత్తూరు మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




OWNER AND PUBLISHED BY DAMA VIJAYAKUMAR, PRINTED AT VIJAY PUBLISHERS AND PRINTERS
D.No. 1-176, ANJUR Village & Post, K.V.B.PURAM Mandal, PIN:517643, Thirupati District A.P. Mobile: 9440352036